RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...


చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 255 పేజీలు - 08 గురువారం 07 ఆగస్టు 2025

## అమిత్ షా సరికొత్త రికార్డ్..

### - దేశ చరిత్రలో ఆయనకే సొంతం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్6:** అమిత్ షా ఆగస్టు 5తో సరికొత్త చరిత్ర సృష్టించారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం హెూంమంత్రిగా పని చేసిన రికార్డ్‌ను అమిత్ షా సొంతం చేసుకున్నారు. కేంద్రంలో ఎక్కువ కాలం హెూంమంత్రిగా పని చేసిన వ్యక్తిగా అమిత్ షా మంగళవారం రికార్డును బద్దలు కొట్టారు. బీజేపీ అగ్ర నేత లాల్ కృష్ణ అద్వానీ రికార్డ్‌ను ఆగస్టు 5న అమిత్ షా బద్దలు కొట్టారు. అద్వానీతో పాటు కాంగ్రెస్‌కు చెందిన గోవింద్ వల్లభ్ పంత్ ఆరు సంవత్సరాలకు పైగా హెూం మంత్రి పదవిని నిర్వహించారు. మోడీ 1.0 పాలనలో హెూం మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ ఐదు సంవత్సరాలు పని చేశారు. తాజాగా అమిత్ షా ఆరు సంవత్సరాల 64 రోజుల పాటు హెూంమంత్రి పదవిలో కొనసాగుతున్నారు.

## బిసి బిల్లును వెంటనే

# ఆమోదించాలి

### మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 06:** బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ మిగతా2లో...



## బిసి రిజర్వేషన్లపై

# మీకెందుకు కక్ష

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్‌ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 06:** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ మిగతా2లో...



## బీసీలపై కాంగ్రెది

# దొంగ ప్రేమ

### 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్6:** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ మిగతా2లో...

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా

# అట్టర్ ఫ్లాప్

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్6:** బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మిగతా2లో...

## భారత్‌కు ట్రంప్ బిగ్ షాక్..


### అదనంగా మరో 25 శాతం సుంకాలు విధింపు



**తొలి అక్షరం/వాషింగ్టన్: ఆగస్టు 06:** భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి బిగ్ షాకిచ్చాడు. భారత్ పై అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించాడు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ.. భారత్ పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మళ్లీ 25 శాతం అదనంగా సుంకాలను విధించడంతో.. భారత్‌పై మొత్తం సుంకాలు 50 శాతానికి పెరిగాయి. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని, ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశాలలో భారత్ ఒకటి అని.. అందుకే భారత్‌తో తాము తక్కువ వాణిజ్య వ్యాపారాన్ని చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నాడు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందున రాబోయే 24 గంటల్లో భారత్ పై సుంకాలను భారీగా పెంచుతానని మంగళవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ చేశాడు. అన్నట్టుగానే ఒక రోజు గడవకముందే భారత్ పై మరో 25 శాతం అదనపు సుంకాలను విధించాడు.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన

# ప్రధాని మోడీ



**తొలి అక్షరం/ఢిల్లీ, ఆగస్టు 06:** దేశ రాజ ధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజె క్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. మిగతా2లో...

## ఉత్తరకాశిలో వరద

# బీభత్సం..

### - 28 మంది కేరళ పర్యాటకులు గల్లంతు



**తొలి అక్షరం/ఢిల్లీ, ఆగస్టు 06:** ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం (ఆగస్టు 5) ఉత్తరా ఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హెూటళ్లను మిగతా2లో...



## సృష్టి ఫెర్టిలిటీ కేసులో

# 17 మంది అరెస్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్6:** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, మిగతా2లో...

## యూపిఐ పేమెంట్లకు

# ఛార్జీలు తప్పవా?




**తొలి అక్షరం/ముంబై, ఆగస్టు 06:** యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్న కు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మిగతా2లో...



## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత

# రాహుల్ గాంధీకి ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 06:** కేంద్రం హెూం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు మిగతా2లో...

## ఓటర్ల లిస్టుపై

# వివరణ ఇవ్వండి

### - ఈసీకి సుప్రీం ఆదేశం




2లో

# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

# ఉత్తరకాశిలో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, ITBP, NDRF, SDRF బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

# యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు. ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

# ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

## - ఈసీకి సుప్రీం ఆదేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 06:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబి తా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు-న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్%  చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి పేజీ తరువాయి)

దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్‌తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్‌ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్‌ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్రం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలేలు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

**సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్**

**జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 06:** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేం దుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందిం చారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు- చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎంకు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు- పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోందని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు-, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ’ అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

# బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని  ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

# హైదరాబాద్‌లో డికె శివకుమార్

## - మర్యాదపూర్వకంగా

## కలిసిన రాజగోపాల్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్6:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్ రెడ్డి





తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 6: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, పురుషోత్తమయగూడెం, గ్రామ పరిధిలోని నూకల నరేష్ రెడ్డి ఏస్టేట్లో హైదరాబాద్ రవీంద్ర భారతి లో 12వ తారీఖున జరగనున్న రాష్ట్ర రెండవ మహాసభ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, అదేవిధంగా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబారీష కూడా పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న, కార్యవర్గ సభ్యులు, తప్పెట్ల సైదులు ,చింత దిలీప్, తదితరులు పాల్గొన్నారు

## ప్రొపెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మలిదశ ఉద్యమ కారుల వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని టిఎన్జీఓ భవనం దగ్గర ఉన్న తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్ ,రాచకొండ జనార్ధన్, పుట్ట మల్లేష్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆడెపు బాలస్వామి, పద్మ సుదర్శన్, పోరెడ్డి శ్రీనివాస్, మొరిగాడి ఇందిరా, గుజ్జ అశోక్,పాశికంటి శ్రీనివాస్, జెల్లీ నర్సింలు, బేతి రాములు,సీసా రాజేష్, ఇక్కిరి సహాదేవ్,మందుల కృష్ణ, కూతటి ఆంజన్ టీంకు, వెంకట్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు మద్దతుగా డిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసిన తెలంగాణ కాంగ్రెసు నాయకులు




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకి మద్దతుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రధాని మోదీని గద్దె దించుతాం

- షాద్ నగర్ తాలూకా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్
- ఢిల్లీలో కేంద్రంపై షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుల విమర్శలు..





తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06: బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వెనుకబడిన వర్గాల ప్రజలు సమర్థిస్తున్నారని షాద్ నగర్ తాలూకా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. ఢిల్లీలో జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఆమోదం పై జరిగిన ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రి ధర్నా కార్యక్రమానికి షాద్ నగర్ నుండి ఓబిసి సెల్ నాగులతో కలిసి ఆయన పాల్గొనట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని చంద్రశేఖర్ కేంద్రంపై విమర్శించారు.

## మృతుడు దండుగుల యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 6వ వార్డు క్రాంతి నగర్లో ఇటీవల దండుగుల యాదగిరి అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. బుధవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు మరియు 2500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన 6వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుళ్ళ నర్సింలు, వల్లేపు ఉప్పలయ్య, ఆలేటి పాండు,వల్లెపు కుమార్, వల్లెపు శ్రీను,వల్లెపు శంకర్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎంపిపి బొరెడ్డి రామ్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపిపి బొరెడ్డి రామ్ రెడ్డిని వారి నివాసంలో బుధవారం రోజున పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహ రెడ్డి, మాజీ ఎంపిపి రవీందర్ నాయక్, నరసింహ రెడ్డి, లచ్చిరామ్ నాయక్, శ్రీను, తదితరులు పాల్గొనారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెల్తున్న బిజెపి నాయకులు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లీ గ్రామంలో బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ఇంటింటికి కరపత్రం స్టిక్కర్ల ద్వారా ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు ఆంబోజు అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి, భూత్ అధ్యక్షులు మెట్టు కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాలన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలేదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసి 17 నెలలు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో నిర్వహించట్లేదు. దీనికి కారణంగా తెలంగాణకు కేంద్ర ఆర్థిక సంఘం నుండి రావాల్సిన 2300 కోట్లు ఆగిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాలలో అభివృద్ధి కావడం ఇష్టం లేదు. పాలన చేతగాని ప్రభుత్వానికి ప్రజలే సరైన సమయంలో గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. ఎన్నికల పట్ల కోర్టు సైతం మొట్టికాయలు వేసే దుస్థితిలో ప్రభుత్వం ఉన్నదని,తక్షణమే ఎన్నికలు నిర్వహించాలన్నారు. రాబోవు ఎన్నికలకు పార్టీశ్రేణులు సమాయత్తం కావాలనీ కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,ఎన్నారై భీమిడి తిరుమలరెడ్డి పాల్గొన్నారు.


## జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి



తొలి అక్షరం/తొర్రూరు , ఆగస్టు 6: తెలంగాణ ఆత్మగౌరవానికి పునాది వేసిన మహానేత, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో బలపరిచిన జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, రామ సహాయం కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయశంకర్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధనకు ఆయన చూపిన మార్గమే మాకు ప్రేరణ అని నాయకులు వ్యాఖ్యానించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన నళ్ళ ప్రభాకర్ రెడ్డి కుమారుడి వివాహ బోడుప్పల్ కేశవ గార్డెన్లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మందడి రామకృష్ణ రెడ్డి , ముగల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్బంగా పూల మాల వేసి ఘనంగా నీవాళులు అరిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్,సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలేరు బిజెపి కార్యాలయంలో చిన్నమ్మ సుష్మాస్వరాజ్ వర్ధంతి

ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



తొలి అక్షరం/యాదాద్రి భువన గిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ బిజెపి కార్యాలయంలో బుధవారం రోజు తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారిచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సుక్కరాజు, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వద్దేమాన్ నరేందర్, జిల్లా ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటింటికి బిజెపి పోలింగ్ బూత్



తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 6: స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్థానిక సంస్థ ఎన్నికల జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. దేశ సమగ్రత కోసం బిజెపిని ఆదరించాలి. కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు కరపత్రం ద్వారా ప్రతి ఇంటింటికి తెలియజేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కన్వీనర్ మెరుగు యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఏరనాగి కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నిలకుర్తి సత్యనారాయణ రెడ్డి బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, శారదా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

- 68 మందికి వైద్య పరీక్షలు
- ఎం.ఎల్.హెచ్.పి అంజలి




**తొలి అక్షరం/చిన్న గూడూరు ఆగస్టు06:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము గుండం రాజు పల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 68 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు అవగాహన తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎన్ఎం నిర్మల, ఆశాలు ధనమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణగిరి దేవస్థానంలో శ్రీవెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం శనివారం రోజు తేదీ:09 ఆగస్టు 2025 నాడు అవుతుంది. ఆరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గిరిప్రదక్షణ ఉంటు ందని ఈ ప్రదక్షణలో పాల్గొనే భక్తులు హిందూ సంప్రదాయ దుస్తులతో ఆ రోజు స్వామి వారి పాదాల వద్దకు ముదస్తుగా చేరుకోని గిరి ప్రదక్షణలో పాల్గోనాల్సి ఉంటుంది అని స్వర్ణగిరి దేవస్థానం యాదాద్రి తిరుమల మానేపల్లి హిల్స్ భువనగిరి వారు భక్తులకు ముదస్తుగా సమాచారాన్ని తెలియజేయుచున్నారు.

# వనమహోత్సవం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన జడ్పీ సీఈఓ శోభారాణి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సిబ్బందితో సమావేశం నిర్వహించి వనమహోత్సవం మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపైన సిబ్బందికి పలుసూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రం నందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణములను పరిశీలించి లబ్ధిదారులకు మొక్కలు అందించి ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని తెలిపిన జడ్పీ సీఈఓ శోభారాణి.ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్, ఎంపిఓ జూలురు పద్మావతి, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ల గౌడ్‌కి నివాళులర్పించిన ప్రముఖ నాయకులు



**తొలి అక్షరం/నరసింహులపేట ఆగస్టు 06:** మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన రాజకీయ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు జక్కి ఎల్ల గౌడ్ 78 అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందారు. వారి భౌతిక దేహాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. పడమటి గూడం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామాన్ని తెలుగుదేశం పార్టీ హయాంలో అనేక రకాలుగా అభివృద్ధి చేసి ఎల్ల గౌడ్ చేసిన అభివృద్ధి పాఠశాలను నిర్మాణం చేశారు. నూతన గ్రామపంచాయతీని నిర్మించారు గ్రామానికి ప్రజల అవసర నిమిత్తం నీటి బావిని తీంచారు అప్పటి గ్రామీణ యోజన పథకంలో గ్రామంలోని స్టేజి దగ్గర నుండి పాఠశాల వద్దకు బీటీ రోడ్డు నిర్మాణం చేయించారు. గ్రామానికి ఎప్పుడు ఏమి కావాలో అభివృద్ధి చేసి చూపించిన నేత ప్రజల మధ్య లేకపోవడం బాధాకరమని గుర్తు చేసుకున్నారు. 2009లో ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్ గెలవడంలో కీలకపాత్ర వహించినట్లు తెలిపారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ తొర్రూర్ వైస్ మార్కెట్ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని రవీందర్ కల్లు కార్మిక సంఘం నాయకులు గునిగంటి మోహన్ మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి గుండ గాని లింగయ్య గండి వెంకటనారాయణ మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ వివిధ కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# వాళ్లు పిల్లలను తెస్తున్నారు.. వీళ్లు టీచర్లను పంపించేస్తున్నారు..

**డిప్యూటేషన్ల పేరిట గ్రామాలు దాటి పట్టణాలకు పంతుళ్లు**

**గ్రామీణ విద్యార్థులకు తప్పని అవస్థలు..**

**ఫిర్యాదు చేసినా స్పందన లేదని కాంగ్రెస్ నేత "రాయికల్ శ్రీనివాస్" ఆగ్రహం..**

**రాయికల్ ప్రభుత్వ పాఠశాల దుస్థితిపై తీవ్ర అసహనం**






**తొలి అక్షరం/ఫరూక్ నగర్,ఆగస్టు 06:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని గ్రామీణ నాయకులు ప్రైవేటు పాఠశాలలను వద్దని మరీ సర్కారు బడులకు పిల్లలను తెస్తున్నారు.. కానీ విద్యాశాఖ అధికారులు డిప్యూటేషన్ల పేరిట ఉన్న టీచర్లను వేరే ప్రాంతాలకు తరీమేస్తున్నారు.. దీనితో ఉపాధ్యాయులు పైరవీల ద్వారా పట్టణాలకు వెళ్లిపోతుంటే, గ్రామీణ బడులలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించడం లేదని షాద్ నగర్ కాంగ్రెస్ యువ నేత "రాయికల్ శ్రీనివాస్" ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 230 మంది విద్యార్థులు ఉన్నారనీ శ్రీనివాస్ వివరించారు. ఇక్కడ 14 మంది ఉపాధ్యాయులు వారికి పాఠాలు చెప్తున్నారు. నిజానికి ఈ సంఖ్య సరిపోదు. అయినప్పటికీ తాజా డిప్యూటేషన్ లో భాగంగా ఇక్కడి నుంచి 5 మంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద పంపిస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు గణిత ఉపాధ్యాయులు ఉండగా వీరిలో ఒకరు పదోన్నతి పై వెళ్ళిపోయారనీ ఇంకొకరిని తాజాగా డిప్యూటేషన్ మీద ఎలికట్టకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మిగిలిన 8 మంది ఉపాధ్యాయుల్లో ఒకరు హెచ్ఎం కాగా, ఇంకొకరు పిఇటి. పరిస్థితి ఇలా ఉంటే విద్యార్థి చదువు ఎలా ముందుకు సాగుతుందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి, మండల విద్యాధికారికి కూడా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ స్పందనలేదని అన్నారు. డిప్యూటేషన్లతో తమకు సంబంధం లేదని స్థానిక అధికారులు చెబుతున్నారని మరి పై అధికారులు ఎమ్మెల్యే నిర్ణయాలకు వారి ఆదేశాలను ఇలా భే ఖాతరు చేస్తారని శ్రీనివాస్ ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు మాన్పించి సమీప మోతి ఘనపూర్ గ్రామం నుంచి కూడా రాయికల్ కు విద్యార్థులను తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే ప్రభుత్వం చెప్పినట్లుగా చదువులు ఎలా ముందుకు సాగుతాయని ఆయన అన్నారు. అధికారులు ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని రాయికల్ జడ్పీహెచ్ఎస్ లో ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ డిప్యూటేషన్లను రద్దు చేయకపోతే సంబంధిత విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను గ్రామస్తులతో సహా ముట్టడిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దిద్దల్ కృష్ణయ్య, ఎర్రోళ్ల యాదయ్య, మహమ్మద్ సమద్, బంగాళకాడి శీను, డీజే వేణు, డిజె శ్రీకాంత్, బాలు, సత్యం, సందీప్, వినయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ ద్వితీయ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6:** బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం.ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గద్దర్ సేవలు చిరస్మరణీయమని ఎందరికో ఆదర్శమని తన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు.ప్రజా యుద్ధ నౌక గద్దర్ స్మృతి లో ఆయన గొంతు వెంట నుండి వచ్చిన కొన్ని పాటలను కొమిరే వెంకన్న, బండ వెంకన్న,రవీందర్ గౌడ్, ప్రవీణ్ కళాకారులు పాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి డెవలప్మెంట్ అధికారి ఎం.నరసింహస్వామి, జిల్లా సివిల్ సప్లై డి.ఎం కృష్ణవేణి, జిల్లా యువజన, క్రీడల అధికారి జ్యోతి, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ టైపిస్ట్ రాము, సిబ్బంది, సారధి టీం లీడర్స్ కొమిరే వెంకన్న, దర్శనం యుగేందర్,బండ వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్ , దేశెట్టి ప్రవీణ్ కుమార్ డప్పు శ్రీనివాస్, అశ్విని, కవిత, రాజ్యలక్ష్మి, రోజా, కీర్తి, సింధుజా తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ, పర్వతగిరి తహసీల్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

- రేపటి లోగా భారతి దరఖాస్తులు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని తాసిల్దార్ ఆఫీస్ లో భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం నెక్కొండ, పర్వతగిరి మండల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు.భూభారతి దరఖాస్తులు పరిశీలించుటకు గడువు ఆగస్టు 15 గా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూభారతి సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం అటెండెన్స్ పరిశీలించి,కార్యాలయంలో పర్సనల్ రిజిస్టర్స్ మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తాసిల్దార్లకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలు వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారా నీళ్లు, వరంగల్ నర్సంపేట్ డి ఎ వో లు, ఫణి కుమార్, డిటిడిఓ సౌజన్య, నెక్కొండ తాసిల్దార్ రాజకుమార్, పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి తదితరులు వారి వెంట ఉన్నారు.

# పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుద్యా తిరుమల్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియాకన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ కక్కెర్ల నాగయ్య,రామరపు రాము వనం యాకంతం ఇదునూరి ప్రభాకర్ వడ్డే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:** ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ ధర్నా దీక్ష ఇంకా కోనసాగుతుందని ఈ దీక్షలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు కోమటిరెడ్డి వెంకటేష్ రెడ్డి,నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఈదీక్షకు సంఘీభావం తెలిపేందుకు హాజరైన కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోయ్, జ్యోతిమణి సెన్నిమలై, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎస్పీ, శివసేన, ఎన్సీపీ ఎంపీలు.తదితరులు హాజరై సంఘీభావంగా తమ మద్దతు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెసు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి: సూపర్వైజర్ రజిని



**తొలి అక్షరం/వేములపల్లి, ఆగస్టు 6:** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం వేములపల్లి 3 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడు నుంచే సరైన పోషకాహారం తీసుకోవాలని , బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లులకు తెలియజేసినారు తదుపరి గృహ సందర్శన చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్స్ రజిత, శశికళ, ఏఎన్ఎం శైలజ ,కవిత ఆశా వర్కర్స్, ఆయా వినోద, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**- పోచమ్మతల్లికి బోనాలు సమర్పించిన చిన్నకోర్పోల్ గ్రామస్తులు**

**- కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని చిన్నకోర్పుల్ గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి కి బోనాల సమర్పించి, మొక్కులు అప్పగించిన గ్రామస్తులు మహిళలు శివసత్తులు, బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్న గ్రామస్తులు, తెలంగాణలో శ్రావణమాసంలో బోనాలు తెలంగాణ సాంస్కృతి అద్దం పట్టే విధంగా పోచమ్మ తల్లికి బోనాల సమర్పించడం ఆనవాయితీ, పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు గంగపురి చంద్రమౌళి, చింతల వేణుగోపాల్, ఐలయ్య కొయ్యడ అశోక్, కొయ్యడ శ్రీనివాస్, బొడ్డుపల్లి యాకయ్య, అజ్మీర శీను, తొగరు వెంకన్న, కొయ్యడ రాజు, ఇంకా గ్రామస్తులు మహిళలు ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు చెల్లించడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ ర్యాలీ

**తొలి అక్షరం/యాదాద్రి వలిగొండ 06:** వలిగొండ మండల రాష్ట్ర, జిల్లా, మండల, వివిధ మోర్చాల పదాధికారులకు, బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు సమాచార నిమిత్తం తెలియజేయు విషయం. తేదీ 07/08/2025, గురువారం రోజున ఉదయం 10 గంటలకు భువనగిరి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న సాయిబాబా గుడి నుండి రాష్ట్ర అధ్యక్షుని బైక్ ర్యాలీ పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ వరకు నిర్వహించడం జరుగుతుంది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రామచందర్ రావు గారు పర్యటన యాదాద్రి భువనగిరి జిల్లాలో భాగంగా మన బోనగిరి పట్టణంలో బైక్ ర్యాలీ మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి వలిగొండ రాష్ట్ర, జిల్లా, మండల, వివిధ మోర్చాల పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్త బంధువులందరూ పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాం. మన గ్రామాల్లోని ప్రతి బూతు నుండి 5 బైకుల చొప్పున రావాల్సిందిగా జిల్లా పార్టీ, మండల పార్టీ నిర్ణయించింది. కావున ప్రతి బూతు నుండి 5 బైకులకు తగ్గకుండా హాజరు కావలసిందిగా తెలియజేస్తున్నాం. ఈ బైక్ లకు పెట్రోల్ ఎవరు వారిదే పోయించుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాం. కావున మండలంలోని ప్రతి రాష్ట్ర, జిల్లా, మండల, బూత్ అధ్యక్షులు ఇట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకొని మీమీ బూతుల నుండి, గ్రామాల నుండి అధిక సంఖ్యలో బైకులు తీసుకురావాల్సిందిగా తెలియజేస్తున్నాం. (గమనిక ) ఎంత పెద్ద నాయకుడైనా ఎవరైనా సరే బైకుల పైన మాత్రమే రావలసిందిగా కోరుకుంటున్నాం. అదేవిధంగా వచ్చినటువంటి కార్యకర్త బంధువులందరికీ భోజన వసతి కల్పించడం జరుగుతుంది. అదేవిధంగా మన వలిగొండ మండల ర్యాలీ నాగిరెడ్డిపల్లి దగ్గర నుండి అందరూ ర్యాలీగా బయలుదేరావాల్సిందిగా తెలియజేస్తున్నాం. ఇట్లు వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ ...


# బీసీలకు 42శాతం రిజర్వేషన్లపైన డిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా

**పాల్గొన్న ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ అధ్యక్షుడు మేకల బాలు యాదవ్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:** బిసిలకు 42%రిజర్వేషన్ కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్లో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలోఇండియా అలయన్స్ లో భాగంగా తెలంగాణ తరుపున ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ అధ్యక్షులు మేకల బాలు యాదవ్ యాదాద్రి భువనగిరి నుండి పాల్గోన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగం వైద్యం సామాజిక,ఆర్థిక, అవకాశాలు, ముఖ్యంగా తెలంగాణ ఓబీసీ ప్రజల హక్కులకు ఏంతో ఉపయోగపడాలని కొరుకున్నారు. అట్లనే దేశంలో ఉన్న అన్ని పార్టీల నాయకులు ఎంపీలు తెలంగాణ కోరుకుంటున్న ఓబీసీ రిజర్వేషన్ కోసం ఇండియా అలియన్స్ లో భాగంగా మద్దతును తెలుపుతూ జంతర్ మంతర్లో ధర్నాకు పెద్ద ఎత్తున తెలంగాణ కాంక్షను ఎన్డీఏ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని రిజర్వేషన్లు అనేవి రాష్ట్రాలు మెజారిటీ ప్రజలు రాజ్యాధికారానికి,కోరుకుంటే ఇచ్చే అవకాశాలను హక్కులు అని తెలియచేశారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/ మిర్యాలగూడ,ఆగస్టు 6:** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేతలు.. మిర్యాలగూడ పట్టణం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించారు.. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, దైవ వెంకటేష్ ,గుడిసె దుర్గ ప్రసాద్, చిట్టి పోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొత్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి ,గౌతమ్, జిడిఆర్ జానీ ,గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్ ,షేక్ ఫయాజ్ తదితరులు ఉన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బొడ్డుపల్లి మెహర్ సుహాస్ జన్మదినం వేడుకలు

**● 50 మంది జిహెచ్ఎంసి పారిశుద్య కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న అనంతరం వారికి బ్రేక్ ఫాస్ట్ ఆల్పాహారం (టిఫిన్) అందజేత**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6:** మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ కమలానగర్ హైదరాబాద్ 320 సి స్పోర్ట్స్ అవేర్ నెస్ లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం. ఎం జె ఎఫ్, బొడ్డుపల్లి రజిత దంపతుల చిన్న కుమారుడు బొడ్డుపల్లి మెహర్ సుహాస్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ కమలానగర్ హైదరాబాద్ 320 సి అధ్యక్షురాలు లయన్ రాజేశ్వరి గౌడ్, 320 సి డిస్ట్రిక్ట్ ర్యాలీ కన్వీనర్ లయన్ పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి లో పారిశుద్య కార్మికులుగా పనిచేస్తున్న 50 మంది కార్మికులకు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం. ఎం జె ఎఫ్, రజిత దంపతులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఓల్డ్ సఫిల్ గూడ డీ మార్ట్ దగ్గర కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం కార్మికులకు బుధవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ అల్పాహారం (టిఫిన్) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బొడ్డుపల్లి కొమరమ్మ, బొడ్డుపల్లి రజిత ఉపేంద్రం, బొడ్డుపల్లి రమేష్ బాబు, బొడ్డుపల్లి ధీరజ్ సుహాస్, బొడ్డుపల్లి ప్రణీతమ్ సుహాస్ తథితరులు పాల్గొన్నారు.

# క్రాంతి హై స్కూల్లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**● నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ మసాల పట్ల మైనర్ బాలికల అత్యాచారాల పట్ల సెల్ ఫోన్ వాడుతున్నటువంటి పిల్లలు అన్ని యాప్లను ఓపెన్ చేయకుండా చాలా జాగ్రత్తగా ఫైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో విద్యార్థిని విద్యార్థులకు విడమర్చి వివరించడం జరిగింది. అదేవిధంగా దారి వెంట వెళుతున్న క్రమంలో పోకిరిగాళ్లు చిడయించినట్లయితే వెంటనే 100 డయల్ చేయాలని, ఇంకా పాఠశాలలో గాని ఇతర చుట్టుపక్కల ఉన్నటువంటి పరిస్థితులలో గోల్డెన్ అవర్ని ఉపయోగించుకోవాలని అంటే విద్యార్థిని, విద్యార్థులతల్లిదండ్రులు నిరక్షరాశులు కావున ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని,అదేవిధంగా విద్యార్థని, విద్యార్థులకు మోసగాళ్లు మోసం చేసినట్లయితే 1903 కి కాల్ చేయాలి. అని నెక్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది తరపున క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్, బి, రమేష్ పి, సుమన్,జి, సంపత్ సిహెచ్ సూరయ్య, హెచ్, రాజమౌళి, ఏ,సదానందం , డి, శ్రీధర్ ఫిజిక్స్ , కే సుధాకర్, ఈ, మాధవి మేడం, రవళి, శిల్ప, పద్మ, కవిత, పీఈ టి అనిత మేడమ్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల జాతర

**● ముత్యాలమ్మ గుడిలో సందడి**

**● పాడిపంటలు చల్లంగా ఉండాలని పేట వన దేవతలకు మొక్కులు**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 6:** మండలంలోని వంతడపాలజయపురం తో పాటు వివిధ గ్రామాలు గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా బోనాల పండుగను గ్రామ ప్రజలు అందరు కలిసి జరుపుకున్నారు. బోనాల పండుగ శ్రావణ మాసంలో జయపురం గ్రామాలో జరుపుకోవడం ఈగ్రామంలో విశేషం. గ్రామ బొడ్రాయి వద్ద ఉదయం పూజలు, అమ్మవార్లకు ధూప,దీప నైవేద్యాలను . గ్రామాల్లో గ్రామదేవతలు దుర్గమ్మ, ఎల్లమ్మ, పోశమ్మ, మైస్మమ్మ, నల్లపోచమ్మ, కట్టమైసమ్మ, పెద్దమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, మారెమ్మ, పోలేరమ్మలను గ్రామాలల్లో భక్తులు దేవాలయల్లో కొలువుంచుకొన ప్రత్యేక పూజలు చేసినారు. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించడమే బోనం. వండిన అన్నంతో పాటు పాలు, బెల్లం, కొన్ని మార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. గ్రామాలో గ్రామదేవతల ఆలయాలన్నీ మామిడి కొమ్మలు, అరటి మండలు, దీపాల కాంతులతో అలంకరిస్తారు. అమ్మవారికి బోనం వండడానికి ఎక్కువగా మట్టి కుండలే వాడుతుంటారు. కొత్తకుండను తెచ్చి, కట్టెల పొయ్యి మీద బోనం వండడం ఆనవాయితీ. బోనం వండిన తరువాత బోనం కుండను శుభ్రం చేసి సున్నం రాసి, పసుపు,కుంకుమలతో అలంకరిస్తారు. తరువాత బోనం కుండ మీద దీపం కంచుడు పెట్టి దాని చుట్టూ పూలమాలను అలకరించి వేప కొమ్మలను బోనానికి పెడతారు. మహిళలు ఊరేంగింపుగా తీసుకువచ్చిన బోనాన్ని దేవాలయ ప్రాంగణం ముందు రాసిగా పోస్తారు. దాన్నే రతి అని పిలుస్తారు. రతి మీద కుంకుమ, పసుపు చల్లి అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మెక్కులు, ముడుపులు చెల్లించుకుంటారు. సాయంత్రం మహిళలంతా కలిసి బోనాలను ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో, డీజియుతో బొడ్రాయి చుట్టూ తిరిగి గ్రామ దేవతకు పూజలు చేసినారు. ఈ సంవత్సరము బోనాల పండుగ చాలా ఆనందంగా ఉంది అంటూ గ్రామస్తులు తెలిపారు.

# ఎల్లప్పుడూ మొక్కలు నాటాలి

**- హరిత మిత్ర రాష్ట్ర అవార్డు గ్రహీత....దైద వెంకన్న..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6:** ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న అందరూ భగుండాలని వారికి స్వచ్ఛమైన గాలి అందించడమే లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమానికి క్రమం తప్పకుండా కృషి చేస్తున్నాడు. దీనిలో భాగంగానే వరంల్లులో లేబర్ కాలనీలో ఉంటున్న బాసిక విజయ్ తన పుట్టిన రోజు వేడుకకు రమ్మని ఆహ్వానించగా వరంగల్ కి వెళ్ళి భాసిక విజయ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వారికి మొక్కను బహుకరించారు. వెంకన్న మాట్లాడుతూ పుట్టినరోజు,పెళ్లి రోజు,గృహప్రవేశలకు,చనిపోయిన రోజు,పెద్ద కర్మ ల సందర్భాలల్లో ఇప్పటి వరకు 3 లక్షలకు పైగా మొక్కలు ఇచ్చానని తెలిపారు. ఈకార్యక్రమంలో జక్కం దాసు,యండి యాకూబ్,బరిగేల సుధాకర్,ఐత అరుణ్, మల్కా శ్రీనాథ్,సలీం,బాసికే అఖిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 06:** షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జేఏసీ నేత కరుణాకర్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేళ జేఏసీ నాయకుడు కర్ణాకర్ జన్మదిన వేడుకలను జేఏసీ చైర్మన్ జనార్ధన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా జరిపారు. జయంతి వేడుకలను జరిపిన అనంతరం కరుణాకర్ కు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జేఏసీ చైర్మన్ జనార్ధన్, కన్వీనర్ నక్క బాలరాజ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, బుచ్చ య్య, అద్దెట్ల రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకుడు మేకల వెంకటేష్, టీఎన్జీవో నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,జర్నలిస్ట్ కెపి, టిజీ శ్రీనివాస్ లు కరుణాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆర్ , బి గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపెల్లి రత్నం, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియాకన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి ఎన్ఎస్ యుఐ బోడ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ కక్కెర్ల నాగయ్య, రామరపు రాము వనం యాకంతం పోరండ్ల రాంచందర్, ఇదునూరి ప్రభాకర్,వడ్డే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులు రాజకీయ నాయకులపైన దృష్టి పెట్టండి

**- అవినీతి నిరోధక శాఖ అధికారులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ విజ్ఞప్తి**



తొలి అక్షరం/మిర్యాలగూడ ఆగస్ట్ 6: అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ మధ్యన మెరుపు దాడులు చేస్తూ ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచాలు తీసుకుంటే వారిని పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నారనీ ఇది చాలా సంతోషించ దగిన పరిణామమని. అలాగే రాజకీయ నాయకుల పైన కూడా ఒక కన్నేసి ఉంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఏసీబీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న లంచాలు తీసుకునే అవినీతిపరులని అందులోనా బడుగు బలహీన వర్గాలను పట్టుకుంటున్నారని, లక్షలకు లక్షల రూపాయలు లంచాలు తినే రాజకీయ నాయకుల పైన కూడా దృష్టి పెడితే వాళ్ల బండారం కూడా బయట పడుతుందన్నారు

# అధికారికంగా భువనగిరి ఖిల్లా మీద పాపన్న జయంతి ఉత్సవాలు జరపాలని కలెక్టర్‌కి వినతి



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 6:కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) ఆగస్టు 18వ తేదీన పాపన్న జయంతి ఉత్సవాలను యాదాద్రి జిల్లా కేంద్రంలో ఉన్న గుట్టపైన అధికారికంగా నిర్వహించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది అందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరా వు సానుకూలంగా స్పందించారని తెలిపినారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ రాజు గౌడ్ సత్యనారాయణ గౌడ్ మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు

# కొమ్మాయిగూడెం ఉపాధ్యాయులు గడ్డం శ్రీనుకు సన్మానం





తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 6: కొమ్మాయిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం శ్రీను తాను రాసిన పాటకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చినందుకు"నను గన్న నా పల్లె తల్లిరా "అద్భుతమైన ఆదరణ పొందిన సందర్భంగా జడ్పీహెచ్ఎస్ వట్టిమర్తి, చిట్యాల మండలం వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు కవి మిత్రులు పెరుమాళ్ళ ఆనంద్ సార్, వారి ఉపాధ్యాయ సోదరులు గడ్డం శీను, మరియు సింగర్ పద్మ ని ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. వారి అభిమానానికి హృదయపూర్వక ధన్యవాదములు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 6: రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ రావుఫ్ అలీ,ఏపీఓ వెంకన్న,కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కమలాకర్,జూనియర్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు13న ఆలేరులో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాసభ

**● రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి ● ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 06:వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 13వ తేదీన ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఆలేరు నియోజకవర్గం కేంద్రంలోని రహదారి బంగ్లాలో నియోజక వర్గ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ విహెచ్పీఎస్ కార్యకర్తల సమావేశం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల



పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూలలా తిరుగుతూ 13 వ తేదీన ఆలేరుకు వస్తున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,వి ఎచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు ధరణి కోట నర్సింహ్మా,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య,వివిధ మండలాల నుండిఎమ్మార్పియస్,ఎంఎస్పీ,వి ఎచ్ పి యస్ నాయకులు సిద్దా రెడ్డి, లోడి ధనుంజయ్య గౌడ్,గుజ్జ అశోక్, బండ జహంగీర్,సింగారం రమేష్, సిలువేరు విజయ్, సందేపల్లి రామ్ నర్సయ్య మాదిగ, కంతి దిలీప్, కంతి శ్రీనివాస్, జెరిపోతుల కరుణాకర్, ఆకారపు లక్ష్మీ నారాయణ, ఆదేపు పాండు,అఖిల్, పర్రె రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆచార్య జయశంకర్

**● తెలంగాణ తలెత్తి నిలవాలంటే జయశంకర్ ఆశయాలు నెరవేరాలి ● మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● షాద్ నగర్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ● న్యూ సిటీ కాలనీలోని ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు**



తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06: తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ న్యూ సిటీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయం



తో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, పార్టీ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలతో పాటు మహిళా నాయకురాలు మర్చ ఉమాదేవి నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నౌక ప్రొఫెసర్ జయశంకర్

**షాద్ నగర్ జేఏసీ నేతలు జనార్ధన్, కరుణాకర్, బాలరాజ్**

**ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి షాద్ నగర్ జేఏసీ నివాళి**

**జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళి అర్పించిన విద్యావంతుల వేదిక కన్వీనర్ టీజీ శ్రీనివాస్**




తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా షాద్ నగర్ జేఏసీ చైర్మన్ జనార్ధన్, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, కన్వీనర్ నక్క బాలరాజ్ ల ఆధ్వర్యంలో పలువురు జేఏసి నాయకులు నివాళులర్పించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, పెళ్లి కూడా చేసుకోకుండా తన జీవిత సర్వస్వాన్ని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకే అంకితం చేశారని, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ నిజమైన బిడ్డగా వారు అభివర్ణించారు. తెలంగాణ భావజాల వ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. మలిదశ ఉద్యమ రథసారథిగా ఉద్యమకారులకు వెన్నంటే ఉంటూ.. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన అవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది అని అన్నారు. అందుకు తెలంగాణవాదులంతా కంకణబద్ధులై ఉంటారని ఆశిస్తూ.. జోహార్ జయశంకర్ సార్.. జై తెలంగాణ అంటూ జేఏసీ నేతలు నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ టిజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ కు జన్మనిచ్చిన సొంత గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రభుత్వం ప్రకటించి అక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరసింహులు తిరుమల సత్యం రవీందర్ నాయక్ నర్సింహులు రాములు అర్జున్ కుమార్ మధురాపురం వెంకట్ రెడ్డి, శ్యామ్, అశోక్ ఆర్టీసీ నర్సింలు, టీఎన్జీవో నాయకుడు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ నిజమైన వారసులం మేమే

**కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్**

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, తదితర నాయకులు**

**నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు..**




తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06: తెలంగాణ భవిష్యత్తు కోసం తన జీవితాన్నే అర్పించి ఎన్నో కలలు కన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధనలో నిజమైన వారసులు కాంగ్రెస్ నాయకులేనని కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్ స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘునాయక్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి నీళ్లు నిధులు నియామకాల విషయంలో ఎన్నో ప్రణాళికలతో రాష్ట్ర ఏర్పాటుకు శ్రమించారని తెలిపారు. ఆయన ఆశలు




ఆశయాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కుటుంబ పాలనగా మార్చి గత పాలకులు ప్రజలను వంచించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడ్డాక ప్రజా పాలన వచ్చిందని తద్వారా ప్రొఫెసర్ జయశంకర్ ఆశలు ఆశయాలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశించినట్టుగానే ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోని 60 వేల ఉద్యోగాలను ఇచ్చామని అన్నారు. విద్య వైద్యానికి పెద్ద పీఠ వేశామని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలు ఎంతో అన్యానికి గురైన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న వాటిని సహకారం చేసుకునేందుకు తెలంగాణ వ్యాప్తంగా యువతి యువకులు మహిళలు ప్రజలు అన్ని వర్గాల వారు ప్రభుత్వానికి సహకారం అందించాలని అప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు సిద్ధిస్తాయని రఘు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జనార్ధన్, కరుణాకర్, కన్వీనర్ నక్క బాలరాజ్, నాయకులు నరసింహులు తిరుమల సత్యం రవీందర్ నాయక్ నర్సింహులు రాములు అర్జున్ కుమార్ మధురాపురం వెంకట్ రెడ్డి, శ్యామ్, అశోక్ ఆర్టీసీ నర్సింలు, టీఎన్జీవో నాయకుడు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు.

# సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

- లేదంటే పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా చేస్తాం
- జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్ల మూడి శ్రీధర్






**తొలి అక్షరం/మరిపెడ ,ఆగస్టు 6:** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లముడి శ్రీధర్ డిమాండ్ చేశారు. పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో చాగర్లముడి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపా ధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని శ్రీధర్ కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని చెప్పారు. డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాయగాని రాంమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్,మండల బాధ్యులు శ్రీను,లెనిన్, శ్రీధర్,భరత్,సురేష్,కేదారి,రవి,జహీరుద్దీన్, వెంకటేశ్వరరావు,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

- కార్యక్రమంలో డాక్టర్ వి విజయలక్ష్మి... డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు06:** ఈనెల ఆగస్టు 11 వ తారీకు న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి ఫరూక్ నగర్ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రధానోపాధ్యాయులకు మరియు అంగన్వాడి సూపర్వైజర్లకు డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శిక్షణ కార్యక్రమాన్ని షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ నులిపురుగులు అనేవి మానవులలో ప్రేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెంది పరాన జీవులు అని, ఇవి మూడు రకాలు అని. 1). ఎలిక పాములు 2)నులిపురుగులు 3) కొంకి పురుగులు అని చెప్పారు.నులిపురుగులు పిల్లలు ఆరు బయట వట్టి కాళ్లతో ఆడుకొనుటవలన, చేతులు కడుక్కోకుండా ఆహారము భుజించుటవలన, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట వలన, మరియు అపరిశుభ్ర పరిసరాలలో నివసించడం వలన సంక్రమిస్తాయని జే. శ్రీనివాసులు తెలియజేశారు. నులిపురుగులు పిల్లల కడుపులో ఉండడం వలన రక్తహీనత, పోషకాలలోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియు ఆందోళన, కడుపునొప్పి, వికారము, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారికి ఆల్బెండజోల్ మాత్ర మ్రింగించినట్లైతే, పిల్లల్లో రక్తహీనతను నియంత్రిస్తుంది అని, పోషకాల గ్రహతను మెరుగుపరుస్తుందని, వీటి వలన పిల్లల్లో ఏకాగ్రత, విద్యను నేర్చుకోగల సామర్థ్యంను, పని సామర్థ్యాన్ని పెంచుతుందని, పర్యావరణంలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందని జె.శ్రీనివాసులు తెలియజేశారు. తదుపరి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు 11 వ తారీఖున అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో మరియు కాలేజీలోని 1 నుండి 19 వయసు గల విద్యార్థులందరికీ ఆల్బెండెడ్ జోల్ టాబ్లెట్ల ను మ్రింగించాలని చెప్పారు. 1 నుండి 2 సంవత్సరముల విద్యార్థులకు అఫ్ టాబ్లెట్ క్రష్ చేసి వాటర్ లో కలిపి తాపాలని చెప్పారు, 2 నుండి 3 సంవత్సరముల విద్యార్థులకు ఒక టాబ్లెట్ పౌడర్ చేసి వాటర్ లో కలిపి తాపాలని తెలియజేశారు. 4 నుండి 19 సంవత్సరం గల విద్యార్థులకు ఒక ఆల్బెండజోల్ టాబ్లెట్ ను నమిలి మ్రింగమనీ చెప్పాలని తెలియజేశారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను ఒకేరోజు అన్ని స్కూళ్లలోని విద్యార్థులకు మ్రింగించడం వలన ఈ నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని అరికట్టవచ్చని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, బూర్గుల వైద్య అధికారి డాక్టర్ రాఘవేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, అమృత, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, లింగం రవికుమార్ మరియు ఫరూక్ నగర్ మండలంలోని అన్ని , ప్రైవేటు స్కూల్ ల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు..

# కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు ప్రభుత్వం

- 8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి రామన్నపేటలో ధర్నా
- పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 6:** రామన్నపేట: విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం రామన్నపేటలో విద్యార్థులతో కలిసి మహాధర్న నిర్వహించారు విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని.. అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని.. అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది 8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని రామన్నపేటలో కాలేజీ బాయ్స్ గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి ఫీజ్ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని ఆయన స్పష్టం చేశారు. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ. 8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ప్రభుత్వ నాయకుల జీతాలకు పెట్టుకోండి ట్రస్ట్ బ్యాంక్ ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని.. ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాం డ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస ళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి సంక్షేమస్టలకు సొంత భవనాలు నిర్మించాలి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి విద్యార్థుల అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించలి లేని ఎడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేసి రాష్ట్ర ప్రభుత్వంని అట్టుడికి ఇస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం,మోటే నవీన్, మాదం లింగస్వామి,, మైపాల్ రెడ్డి, రజాక్, ఉపేందర్,దీపక్, ప్రవీణ్, వైష్ణవి, రమాదేవి, విష్ణు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండో వర్ధంతి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6:** మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్ కు నివాళులు అర్పించటం జరిగింది.గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గద్దర్ అత్యంత పేదరికం, దళిత కుటుంబంలో జన్మించి అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే ఆర్ ఈ సి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.తెలంగాణలో దళిత, గిరిజన బహుజన పీడిత వర్గాల కోసం కాలుకి గజ్జ కట్టుకొని గ్రామ, గ్రామానికి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకై నిలబడ్డారు.ఈ కార్యక్రమంలో సామ పాపన్న,దొడ్డేల రామ్మూర్తి,భూక్య శ్రీనివాస్, వాసం ఆనంద్,జరుపుల బుద్ధియా నాయక్,ఉప్పలయ్య,చేకూరి గణేష్, చెన్నూరి వెంకన్న, గడిసందు రామన్న, రసమాల ఎల్లయ్య, దుర్గి నరసయ్యతదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలతోనే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి

**సంజయ్ గాంధీ నగర్ కాలనీ లో ముర్రు పాల వారోత్సవాలు**

**పౌష్టిక ఆహారంపై మహిళలకు అవగాహన కల్పించిన అంగన్వాడీ టీచర్లు**

**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06:** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సంజయ్ గాంధీ నగర్ కాలనీలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో ఆగస్టు ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ తెలిపారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ, టీచర్లు పద్మ జయమ్మ రాధా భారతి కవితా శ్రీదేవిల ఆధ్వర్యంలో నిర్వహించిన ముర్రుపాల వారోత్సవాలలో తల్లిపాల విశిష్టతపై మహిళలకు అవగాహన కల్పించారు. ముర్రుపాల యొక్క అద్భుత గుణాల గురించి, ముర్రుపాలను పిల్లలకు ఇవ్వడం వలన పెరిగే వ్యాధి నిరోధక శక్తిని గురించి అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు తల్లులకు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా తల్లి పూర్తిగా ఆరోగ్యవంతురాలు అయితే పిల్లల ఎదుగుదలకు కూడా బాగుంటుందని, తల్లి పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉండడానికి సంపూర్ణ పోషక ఆహారం తీసుకోవాలని, తల్లి సంపూర్ణ ఆరోగ్యవంతురాలు అయితే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని, శిశువుకు తల్లిపాలు ఎంతో ప్రాధాన్యమైనవని, శిశువు పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలతో పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. పౌడర్ పాలకంటే తల్లిపాలు ఎంతో విశిష్టమైనవని, వాటిని విధిగా తాగించేందుకు కృషి చేయాలని మహిళలకు సూచించారు.



# ప్రొఫెసర్ ఆచార్య మహనీయుడు జయశంకర్ జయంతి వేడుకలు

**- షాద్ నగర్ జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు**




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06:** సందర్భంగా జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో నివాళులు పూలమాల సమర్పించిన అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప,జిల్లా మీడియా కన్వీనర్ గిరి, టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్, టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కల జలజ, జిల్లేడు చౌదరిగూడ మండల బీసీ సేన అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూష%శీ%.నరేష్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు గడ్డమీది రమేష్ అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, షాద్ నగర్ టౌన్ బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి,నందిగామ మండల ఉపాధ్యక్షులు నరసింహులు ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6:** బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు అధికారి కంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ హాజరయ్యారు, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ నరసింహస్వామి, ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ కిరణ్, డీవిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీహెచ్ఎస్ఓ మరియన్న, మత్స్య శాఖ అధికారి వీరన్న, మైనింగ్ అధికారి వెంకట రమణ, యూత్ వెల్ఫర్ అధికారిని జ్యోతి, సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు ప్రోత్సాహం ఆదర్శం కావాలి




తొలి అక్షరం/మహబూబాబాద్ ఆగస్టు 6: చదువుకోవాలనే పట్టుదలతో ఉన్న పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్ రావు సేవనిరతి గొప్పదని లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న అన్నారు. డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక లయన్స్ భవన్ లో పేదరికంలో ఉన్న ఐదుగురు పిల్లలు ఒక్కొక్కరికి రూ. 20 వేల ఆర్థిక సాయం తన పుట్టిన రోజు సందర్భంగా అందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఎంతో దాతృత్వం కలిగిన లయన్స్ సభ్యులు క్లబ్ లో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఉన్నత విద్య కోసం పరితపించే పేద విద్యార్థులకు క్లబ్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ సేవలను ఇతర లయన్స్ క్లబ్ పెద్దలు కొండపల్లి కేశవరావు, రావుల రవిచందర్ రెడ్డి, డాక్టర్ వి. జగన్మోహనరావు తదితరులు కొనియాడారు. ఈ సందర్భంగా వండర్ కిడ్స్ విద్యార్థులు ఎస్కె. అశ్రర్, ముజమిల్, జోయా, వర్సాటైల్ విద్యార్థినీ కే. గీతిక, శ్రీ చైతన్య విద్యార్థి జి. సాయిరాంలకు ఒక్కొక్కరికీ రూ.20 వేల నగదు చంద్రశేఖర్ అందజేశారు. ఇంకా కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సభ్యులు మాలె కాశీనాథ్, సాదుల సురేష్ బాబు, పమ్మి సనాతనాచారి, ఆల్టెక్ రమేశ్, పి. లక్ష్మి నారాయణ, అనుమాల సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6: 6 వ స్టేట్ లెవెల్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ 2025-26 సీనియర్ పురుషుల, మహిళ విభాగంలో మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ ఫార్మసీ కళాశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి యోగాసనా కు సెలెక్ట్ అయిన మసి త్రిష, అసం మనీష లను అభినంధించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సునీత, అధ్యాపక బృందం. ఈనెల 7, 8 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు వారు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర స్థాయి లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చాలని తెలియజేశారు.

# బీఆర్ఎస్ హయాంలో వచ్చిన ప్రొసీడింగ్స్ అవి..

**షాద్ నగర్‌ను ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారు**

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల పై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు**




తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06: బీఆర్ఎస్ హయాంలో షాద్ నగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేపట్టిన అభివృద్ధి పనులు నియోజకవర్గ ప్రజలకు తెలుసని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం ఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్లు బచ్చలి నర్సింహా, కానుగు అనంతయ్య, నాయకులు పిల్లి శేఖర్, యాదగిరి తెలిపారు. షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ షాద్ నగర్ లో కాంగ్రెస్ నాయకుల వింతపోకడలు చూస్తుంటే నవ్వాలో, ఏడ్వాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో 90% పనులు జరిగాయని ఇంకా కొన్ని పనులు పెండింగ్ ఉన్నందున వాటి కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ టియుఎఫ్ఐడిసికి మొత్తం 37 కోట్లకు ప్రొసీడింగ్స్ పంపించారని అంతలోనే ఎలక్షన్స్ వచ్చాయని పేర్కొన్నారు. తరువాత ఇదే ప్రొసీడింగ్స్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేయించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన శంకుస్థాపనలకు తిరిగి మళ్ళీ టెంకాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి వార్డులో కొంతమంది కాంగ్రెస్ ప్రైవేట్ సైన్యం టేపులు పట్టుకొని కొలుస్తున్నారని వెంట ఇంజనీర్లు కూడా లేరని పేర్కొన్నారు. 11,12,13,14,15 వార్డులలో ఎం అభివృద్ధి చేశామో చూయిస్తామనీ, 90% పనులు అయిపోయాయని కొద్దీ పనులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కొత్త బిచ్చగాళ్ళు పొద్దెరగడు అన్నట్టు ఎవరికో పుట్టిన బిడ్డకీ నేను పేరు పెడుతా, నేను ముద్దు పెడుతా అంటే ఎట్లా అని తీవ్రమైన వ్యాఖలు చేశారు

# గద్దరు వర్ధంతి జయశంకర్ జయంతి

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6: స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి, తెలంగాణ పితామహులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ తన గలం ద్వారా నైజాం రాజుల దూరంగతాలను అడ్డుకట్ట వేసి ప్రజా చైతన్యం చేశారు. అదేవిధంగా సామాజిక చైతన్యం కోసం ప్రజలను ఎప్పటికప్పుడు తన పాటల ద్వారా రచనల ద్వారా నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేశారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోయింది ఏ విధంగా మోసపోతుంది అనేటటువంటి విషయాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత కేంద్ర ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు తెలియజేసి ప్రజలను జాగృతం చేసిన మహనీయుడు నీళ్లు, నిధులు, నియామకాలు విషయాలలో తెలంగాణ పూర్తి స్థాయిలో నష్టం వస్తుంది అందుకోసం సకల జనులు తెలంగాణ సాధించేదాకా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కేబుల్ శంకర్, మెడికల్ ఇంచార్జ్ కృష్ణారావు, అధ్యాపకులు ప్రసాద్, రేణుకఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# అవినీతి ఆరోపణలపై చర్యలు కరువేనా!.

- దినదిన గండంగా మారిన గెస్ట్ టీచింగ్ బ్రతుకులు
- గత ఆర్సిఓపై వచ్చినట్లే ప్రస్తుత అధికారిపై భారీ ఎత్తున ఆరోపణలు.
- రాజభవన్‌లో గవర్నర్ మాదిరిగా ఇంటి నుండే ఆఫీస్ కార్యకలాపాలు.
- కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు.



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 6: నల్గొండ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ సొసైటీ సెక్రటరీ సేవలకు మచ్చ తెచ్చే విధంగా ఈమె పనితీరుఉంది. అతిథి బోధన సిబ్బంది సమాన పనికి సమాన వేతనం ,ఉద్యోగ భద్రత కరువై,అదనపు పని గంటలు, కనీస వేతనాలు అందక దినదిన గండంగా బ్రతుకులు తయార య్యాయని, చెన్నోజు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.రిక్రూట్మెంట్ లేక బోధనపై మక్కువతో సమాజంలో సేవలు అందించాలని మంచి ఫలితాల కోసం కృషి చేస్తున్న అతిథి సిబ్బంది పై నల్గొండ జిల్లా ఆర్ .సి .ఓ తీవ్ర వేధింపుల కు గురవుతున్నారు.అత్త ఒకప్పుడు కోడలు అనే సామెత ఉంది . జిల్లా ఆర్సిఓ అనగానే ఐఏఎస్ , గ్రూప్ వన్ అధికారి అసలే కాదు . తనూ ఉపాధ్యాయురాలు నే ! అన్నా సంగతి మర్చిపోయి గెస్ట్ టీచర్స్ ను కనీస మర్యాద లేకుండా ఇబ్బందులకు గురి చేస్తు చిన్న, చిన్న కారణాలతో వారిని తీసి వెంటనే ఇతరుల నుండి డబ్బులు తీసుకుని నియమిస్తున్నట్లు , ఒక విద్యాసంస్థలో లేని సబ్జెక్టుకు అధ్యాపకులను నియమించుకొని వారి పేరు మీద డబ్బులు డ్రా చేసినట్లు, ఈ మధ్యకాలంలో జరిగిన ఎంపిక డెమో క్లాసులలో భారీ అక్రమాలు జరిగినట్లు ఇప్పటికే పలు ప్రజాసంఘాలు బహిరంగ పత్రికా సమావేశాల ద్వారా అవినీతి ఆరోపణలు చేశారు. అయినా ఆమె తీరు మారలేదు .ఉన్నత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా!. అనే సందేహం కలుగుతుంది. సత్వరమే !.సొసైటీ ఉన్నతాధికారులు కలుగా చేసుకొని ఆర్ .సి. ఓ పై విచారణ జరిపించాలని కోరారు. రాజ్ భవన్ నుండే గవర్నర్ విధులు నిర్వహించినట్లు ఇంటి నుంచే ఆఫీస్ వెళ్లకుండా కార్యకలాపాలు నడుపుతున్నట్లు ప్రవేశాల కోసం వచ్చే తల్లిదండ్రులు కార్యాలయం వద్ద రెండు, మూడు రోజులు పడిగాపులు కాస్తున్నట్లు తల్లిదండ్రులు ,ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈమె విధుల దుర్వినియోగం అవినీతి ఆరోపణలపై సత్వరమే సమగ్ర విచారణ జరిపించాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు సొసైటీ ఉన్నతాధికారులను కోరారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమం



తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 06: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులతో కోర్టు కాంప్లెక్స్ మరింత శోభాయమానంగా మారనుంది. షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు కాంప్లెక్స్ లో సిసి రోడ్డు నిర్మాణం కొరకై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సంప్రదించగా న్యాయవాదుల కోరికపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి తక్కువ కాలంలో మున్సిపల్ నిధులు కేటాయింప చేయించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రోత్సాహం అందించారు. మున్సిపల్ నిధులు కేటాయించడంతో కోర్టు కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి మరియు జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవీలు హాజరయ్యి పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి సిసి రోడ్డు పనులను ప్రారంభింపజేశారు. న్యాయవాదులు అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే అధికారులతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడానికి పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, శ్రీనివాస్ రెడ్డిలతో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంతోషం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కోర్టు కాంప్లెక్స్ లో బహుళ అంతస్తు నిర్మాణం కొరకై 8 కోట్ల రూపాయల అనుమతులకు కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు కూడా న్యావదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన కార్యక్రమాలతో కోర్టు కాంప్లెక్స్ నూతన శోభను సంతరించుకొని ఉంది. కక్షిదారులకు అనుగుణంగా కోర్టు కాంప్లెక్స్ మారని ఉండడంతో అటు కోర్టు సిబ్బంది, ఇటుక కక్షిదారులు, మరొకవైపు న్యాయవాదులు సమిష్టిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జయశంకర్ జయంతి



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 6: ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వరరావు హాజరై పూలమాల తో నివాళులు అర్పించారు. ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తన భావజాల వ్యాప్తి ద్వారా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలను సందర్శించి సభలు, సమావేశాలు నిర్వహించి తెలంగాణ యువకులలో తన భావజాల వ్యాప్తి ద్వారా స్వరాష్ట్ర ఆకాంక్షను పెంచటంలో ఎనలేని కృషి చేశారని , జయశంకర్ స్వరాష్ట్ర సాధనే శ్వాసగా జీవించి, ఎన్నో పుస్తకాలు రచించి, చివరికి స్వరాష్ట్రం నెరవేరే క్రమం కనుచూపుమేరలో ఉండగా తన జీవితాన్ని ముగించారని అన్నారు,అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు మహబూబాబాద్ ప్రాంతాన్ని కూడా అనేకసార్లు సందర్శించిన క్రమంలో మాలాంటి తెలంగాణ ఉద్యమకారులకు వారితో సాన్నిహిత్యం ఉన్నదని , వారు చాలా నిడారంబర జీవితాన్ని అలవర్చుకొని తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు విశ్రమించని గొప్ప మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి విష్ణువర్ధన్ ,ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాసులు ,పెద్ది వెంకన్న, గోనే శ్యామ్ రావు ,కోట సుధాకర్, బి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, మధుసూదన్ రెడ్డి ,మద్దెర్ల రాజన్న, డోలి జగదీష్, జి వెంకటేశ్వర్లు,బూర్ల ప్రభాకర్, రామకృష్ణారావు, తోలెం వెంకటేశ్వర్లు, నేతుల వెంకన్న, శ్రీహరి, దామోదర్ , దేవేందర్ రెడ్డి, విద్యాసాగర్, రఫిక్ ,సంద వెంకన్న, బి. శ్రీనివాస్, మోహన్ , పగడయ్య, రమేష్ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, స్టేట్ కౌన్సిలర్ చుంచు శ్రీశైలం ,జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ , రామ లింగారెడ్డి, అంజన్న, చీకటి ఉపేందర్, మంగీలాల్, జయరాజ్, బద్రు ఎస్ విద్యాసాగర్, సదయ్య కూడా పాల్గొని నివాళులర్పించడం జరిగినది.

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ వస్తం) ఆగస్టు 6: జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని అన్నారు.తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.తెలంగాణ మలిదశ ఉద్యమానికి అనునిత్యం అండగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది.దీనికి తెలంగాణవాదులందరూ కంకణబద్ధులై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ కట్ట స్వామి వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు